BHARATH SAMACHAR DIGITAL

2, జనవరి 2026, శుక్రవారం

భారత్ సమాచార్

ఆదర్శంగా నిలిచిన కనకదుర్గా యూత్



భారత్ సమాచార్.నెట్, నల్గొండ జిల్లా: ఆర్భాటపు వేడుకల కంటే సేవే మిన్న అని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లికి చెందిన శ్రీ కనకదుర్గా యూత్ సభ్యులు నిరూపించారు. నూతన సంవత్సర వేడుకల కోసం కేటాయించిన ఖర్చును విద్యార్థుల సేవ కోసం వెచ్చించి ఆదర్శంగా నిలిచారు.

అవంతిపురం గ్రామంలోని ప్రభుత్వ చెవిటి–మూగ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు వీరు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంతేకాకుండా, విద్యాలయ అవసరాల నిమిత్తం కుర్చీలు, టేబుళ్లను విరాళంగా అందజేశారు. వేడుకలను విరమించుకుని, ఆ నిధులతో మూగ జీవుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన యువకుల చొరవను స్థానికులు, విద్యాలయ సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుడిగ వినోద్, సంతోష్, నవీన్, చాగంటి శ్రీనివాస్, ఇతర సభ్యులు పాల్గొని, నేటి యువతకు సేవయే పరమార్థమని చాటి చెప్పారు.

© 2026 Bharath Samachar